# స్నేహానందం


**--- తంగిరాల జానకిరామ్**

**హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్ళే సూపర్ డీలక్స్ బస్సు చీకటిని దూసుకుంటూ వేగంగా వెడుతోంది. కొంతమంది నిద్రలో జోగుతున్నారు. కొందరు గతాన్ని తలచుకుంటూ నిట్టూర్పులు విడుస్తున్నారు. కొందరు ఏ ఆలోచనా లేకుండా శూన్యంలోకి చూస్తుంటే, మరి కొందరు భవిష్యత్తును తలచుకొంటూ గాలిలో మేడలు కడుతున్నారు.**

నా మనస్సు బస్సుకంటే వేగంగా వెడుతోంది. ఎప్పుడెప్పుడు ఇల్లు చేరదామాని తహతహలాడుతున్నాను. బస్సు దిగి పరిగెడితే! ఆలోచించలేకపోతున్నాను. తల పగిలిపోతోంది. లక్ష అనుమానాలు, భయాలతో మన సంతా చిందరవందరగా వుంది. సాయంత్రం సుభద్ర ఇచ్చిన టెలిగ్రాం చదవగానే నవనాడులూ క్రుంగిపోయాయి. కాళ్ళు గజగజా వణికాయి. ఇంకా వణుకుతూనే వున్నాయి. "మున్నా మిస్సింగ్ - స్టార్ట్ ఇమిడియట్లీ" అదే వాక్యం చెవుల్లో ఇంకా ప్రతిధ్వనిస్తూనే వుంది. ఆఫీసు పనిమీద క్యాంపు కొచ్చి ఇంకా రెండు రోజులవలేదు. అంతలోనే ఇంత ఘోరం! మున్నా నా ప్రాణం. నా సర్వస్వం. లేకలేక పుట్టిన ఒక్కగానొక్క కొడుకవడంతో ఏ లోటూ లేకుండా గారాబంగా పెంచాను. అడిగినవన్నీ ఇచ్చాను. అడగనివన్నీ చేశాను. సెవెంత్ క్లాసు ప్యాసయితే వాచీ కొనిపెడతానని వాగ్దానం చేశాను. పరీక్షలు దగ్గర కొచ్చాయి. చెడు సావాసాలు పట్టి, బడి ఎగ్గొట్టి, మ్యాట్నీ సినిమాకు వెళ్ళాడని తెలిసి రెండు తగలనిచ్చా. అయితే మాత్రం! ఇంతపని చేస్తాడనుకోలేదు. పాపం సుభద్ర ఒక్కర్తీ ఎంత కంగారుపడుతోందో. పోలీసు రిపోర్టన్నా ఇచ్చిందో లేదో! మున్నా కోసం ఎక్కడని వెతకాలి? ఎక్కడి కెళ్ళాడని వెతకాలి?

బస్సు బ్రేకు పడ్డంతో నా ఆలోచనలకు ఆనకట్ట పడింది. లైట్లు వెలిగాయి. టీ త్రాగేవాళ్ళుంటే త్రాగి రమ్మని డ్రైవరు ఒక గావుకేకపెట్టి బస్సు దిగాడు. నాకు చిరాకేసింది. కోపం వచ్చింది. ఏడుపొస్తోంది. క్షణం ఆలస్యాన్ని కూడా భరించలేకుండా వున్నాను. బస్సు డ్రైవర్ని గుర్రుగా చూస్తూ నేను తిట్టని తిట్టులేదు. విధి లేక క్రిందకు దిగి టీ త్రాగి బస్సెక్కాను.

మళ్ళీ ఆలోచనలు.భగవంతుడి దయవల్ల నాకేలోటూ లేదు. మా నాన్న ఇచ్చిన ఇల్లుంది. ఆరెకరాల పొలం వుంది. కేంద్ర ప్రభుత్వంలో మంచి ఉద్యోగం వుంది. బ్యాంకులో డబ్బుంది. అన్నవరంలో అన్నయ్య, చెన్న పట్నంలో చెల్లెమ్మ వున్నారు.కొంపతీసి మున్నా అన్నయ్య దగ్గరకు వెళ్లి వుంటాడా? వాడికి చీకటంటే వచ్చేంత భయం. ఒక్కడూ అసలు నిద్రపోలేడు. ఆకలికి అసలు వుండలేడు. బహుశా ఊరుదాటి వెళ్ళకపోవచ్చు. వీడి కోసం విజయవాడ మహానగరంలో ఎక్కడని వెతకాలి? నా ఒక్కడి వల్ల అయ్యేపనేనా? పోలీసు రిపోర్టు ఇస్తే, వాళ్ళు మున్నాని వెతికి తీసుకురాగలరా? మున్నా అసలు పారిపోయాడా, లేక ఎవరైనా ఎత్తుకెళ్ళి... ఏమైనా... అమ్మో! వాడికేదన్నా జరిగితే నా బ్రతుకు ఇంతటితో సరి. నేనేం పాపం చేశానని దేవుడు నా కీశిక్ష విధించాడు? కన్నీళ్ళు ధారగా కారుతున్నాయి. మున్నా కోసం నేను మ్రొక్కని దేవుడు లేడు. లాభం లేదు. ఏదో ఒకటి చెయ్యాలి. ఎవరి సహాయమైనా తీసుకోవాలి. ఆఫీసులో నా కోలీగ్స్ అందరూ కళ్ళ ముందు మెదిలారు.




* * *

ఒక ఆదివారం సాయంత్రం.

క్యాషియర్ కామేశ్వరరావు స్కూటర్ మా ఇంటి ముందాగింది.

"అరె! కామేశ్వరరావుగారా! రండి, రండి. ఏమిటి విశేషం? ఫ్యామిలీని కూడా తీసుకొచ్చారే! చాలా సంతోషం. రండమ్మా, లోపలికి రండి. సుభద్రా! ఎవరొచ్చారో చూడు." సాదరంగా ఆహ్వానించాను.

"ఏం లేదండీ! సాయంత్రం ఏమీ తోచక అలా మా మరదలు వాళ్ళ ఇంటికి వెళ్ళివస్తున్నాం. సరే, దారిలోనే కదాని, మిమ్మల్ని చూసిపోదామని వచ్చాం" కామేశ్వర రావు సమాధానం.

కాసేపు లోకాభిరామాయణం, ఆఫీసు విషయాలు మాట్లాడుకున్నాం.వాళ్ల పిల్లలతో మా మున్నా ఏదో ఆటలాడుతున్నాడు. ఇంతలో సుభద్ర కాఫీ, టిఫిన్ తీసుకొచ్చింది.

"ఎందుకండీ ఇప్పుడు ఇవన్నీను! మీకు లేని పోని శ్రమ" కామేశ్వరరావు భార్య మొహమాటంగా అంది.

"ఫరవాలేదు, తీసుకోండి! రాకరాక మా ఇంటికొచ్చారు." బలవంతం చేశాను. "సుభద్రా! పిల్లలకు కూడా పెట్టావా?"

"భలే వారండీ మీరు! నాకు మీరు వేరే చెప్పాలా?" మా ఆవిడ అంటింపు. ఫలహారాలయ్యాయి. "చక్రవర్తి గారూ! చాలా థాంక్స్. ఇంక వెళ్తొస్తాం. సెలవిప్పించండి."

"చాలా హేపీగా గడిచిందండీ! అప్పుడప్పుడు వస్తుండండి." గేటు దాకా సాగనంపాను.

మర్నాడు ఆఫీసులో లంచ్ అవర్లో అందరం కబుర్లు

వెప్పుకుంటున్నాం.

"చక్రవర్తిగారూ! నిన్న మీ ఇంటికి కామేశ్వరరావు వచ్చాడేమిటి? అతని స్కూటర్ మీ ఇంటి ముందుండటం చూశాను." మా బజారులోనే వుంటున్న పిశ్వాద్ క్లర్క్ దుర్గారావు అడిగాడు. మాట్టూ మాశాను. కామేశ్వరరావు లేడు. "అవునండీ! ఆ అడ్డకాళ్ళ వెధవే. పెళ్ళాం పిల్లల్తో సహా తగలడ్డాడు. నేను సినిమాకు వెడదామనుకుంటుంటే వీళ్ళు తయారు. సరే తప్పుతుందా అని ఇంత ఉప్మా చేయించి పెట్టా. భోజనం చేసినట్టు తెగపడి తిన్నారు. ఈ దొంగ వెధవ అసలుపిల్లలకు సరిగా తిండి పెడుతున్నాడా అని అనుమానం. వాళ్ళు ఆబగా నాకుతూతింటుంటే మహా చిరాకేసింది. ఇది చాలదన్నట్టు కాఫీ కుడితి త్రాగినట్టు త్రాగారు. చచ్చాను వీళ్ళని వదిలించుకునే సరికి." అంటూ నవ్వులు.

తరువాత ఎందుకో కామేశ్వరరావు ముభావంగా వున్నాడు. నేనేమీ పట్టించుకోలేదు.

* * *

ఒక రోజు ఉదయం.

ఆఫీసులో అందరం సీరియస్‌గా పనిచేసుకుంటున్నాం. యు.డి.సి. రామారావు ఏదో హడావిడిగా మా సెక్షన్ హెడ్ సుందరం సీటు దగ్గరకు వెళ్ళాడు. ఏదో వినయంగా అడుగుతున్నాడు. ఆయన పెదవి విరుస్తున్నాడు. అక్కడ నుంచి రామకృష్ణ దగ్గరకెళ్ళాడు. ఆయనా అంతే. నిరాశగా వెనక్కి తిరిగి తన సీటు దగ్గరకు వెడుతుంటే, నేనే నా దగ్గరకు పిలిచాను.

"ఏమిటి రామారావుగారూ! ఏదో వర్రీ అవుతున్నట్టున్నారే! సంగతేమిటి? ఏమైనా డబ్బు కావాలా?" అనునయంగా అడిగాను.

"రెండు రోజుల్లో మా బావమరిది పెళ్ళి ఉందండీ! మా ఫ్యామిలీ అంతా ముందే వెళ్ళారు. నెలాఖరు గదా. ఎలాగా అని ఆలోచిస్తున్నాను. నేను వెళ్ళిరావడానికి, ఏదన్నా ప్రెజంటేషన్ కొనడానికి కనీసం రెండు వందలైనా కావాలి" ఆశగా చూశాడు.

"భలేవారే మీరు! ఈ మాత్రానికేనా వాళ్ళనీ వీళ్ళనీ అడుగుతున్నారు. ఆసుందరంగాడి దగ్గరేముంటుంది బూడిద! వాడు రోజూ ఆఫీసు కెళ్ళి రావడానికి వాడి పెళ్ళాం బస్ ఛార్జీ లివ్వాలి. ఇంటి దగ్గర నోరుమూసి బయలుదేరితే మళ్ళీ ఇంటికెళ్ళి నోరు తెరుస్తాడు. దరిద్రపు వెధవ. సరే! ఈ రెండు వందలు తీసుకోండి. సరిపోతాయా. లేక ఇంకా ఏమన్నా కావాలా?"

"చాలా థాంక్సండీ! పరువు నిలబెట్టారు" డబ్బు గబగబా జేబులో పెట్టుకుంటూ అన్నాడు. పెళ్ళికని సెలవు పెట్టి వెళ్ళిపోయాడు.



మర్నాడు లంచ్ అవర్లో.

"చక్రవర్తిగారూ! నిన్న రామారావుకు డబ్బుఏమైనా సర్దుబాటు చేశారా?" సుందరం ఆరా తీశాడు.

'అవునండీ! ఏం చేస్తాం? వెధవ, జాలి మొహం పెట్టి దీనంగా అడుగుతుంటే. అయినా ఈ అంట్ల వెధవ ఇక్కడ ముష్టెత్తికెళ్ళిఅక్కడ అత్తగారింట్లో దర్జా ఒలకబోసి కట్నాలు చదివించకపోతే ఏమైందిట? బుద్ధి లేకపోతేసరి. తిరిగిస్తాడో, వస్తాడో దేవుడికే తెలియాలి. మొన్నటికి మొన్న ఆ షుగర్ పేషెంటు వెధవ లేడూ, వాడేం చేశాడో తెలుసా?"

"ఎవరండీ ఆయన!" సుందరం ఆశ్చర్యంగా అడిగాడు.

"వాడేనండీ! రామకృష్ణ. అర్ధరాత్రి ఇంటికొచ్చి


తలుపు కొట్టాడు. తలుపు తీసి చూస్తే కాళ్ళమీద బియ్యపు బస్తా పడ్డట్టయింది. కెవ్వుమని అరచి, లేపి చూద్దునుగదా! వీడు. కూతురికి ఆగకుండా విరేచనాలవుతున్నాయి. ఆస్పత్రికి తీసుకెళ్ళాలని మూడొందలు పట్టికెళ్ళాడు. నా కనుమానం. పేకాట మధ్యలో డబ్బు అయిపోయి వుంటుంది. ఆడనివ్వం అని గెంటేసి వుంటారు.

''సార్! రామకృష్ణగారి పాప ఇంకా ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అవలేదండీ పాపం!'' మా వెనకాల నుంచి ఆఫీసరు గదిలోకి వెడుతూ అన్నాడు ప్యూను పిచ్చయ్య.

ఆ తరువాత ఒక రోజు రామారావు కోపంగా చూసుకుంటూ నా దగ్గరకు వచ్చాడు. రెండు వందలూ నా బల్లమీద విసిరేస్తూ, ''చక్రవర్తిగారూ! ఇదేమన్నా బావుందా? మీ అంతట మీరు నాకు డబ్బిచ్చి నా చాటున నన్ను నానా మాటలంటారా? - నేను ముష్టెత్తికెళ్ళి కట్టాల్సిన బాకీలు... నేను ముష్టెత్తికెళ్ళి కట్నాలు వదివించానా!'' కళ్ళలో నిప్పులు కురిపిస్తున్నాడు.

''నేనా! నేను అలా అంటానని ఎలా అనుకున్నారు? మీరు ఇబ్బంది పడుతుంటే చూడలేక, మీరు అడక్కపోయినా ఇచ్చినందుకా నా మీద ఈ అభాండం వేస్తున్నారు! మిమ్మల్ని ఆ మాట నిజంగా నేను అని వుంటే, నా కళ్ళు పేలిపోతాయి. నా నాలుక చీలిపోతుంది. ఎవరో గిట్టనివాళ్ళు కల్పించి చెప్తే మీరునమ్మడమేనా?'' సమాధానం బాగా చెప్పాననుకుంటూ, మాకేసే చూస్తున్న సుందరాన్ని చూసి ఉలిక్కిపడ్డాను. 'ఛీ!' అంటూ రుసరుస లాడుతూ వెళ్ళిపోయాడు రామారావు.

తరువాత కొన్నాళ్ళకు మా మున్నా పుట్టిన రోజని ఆఫీసులో కాఫీలిప్పించబోతే అందరూ తలా వంకా పెట్టి చాలా మృదువుగా, మర్యాదగా తిరస్కరించారు. అయినా నేనేమీ పట్టించుకోలేదు.




* * *

గతం అంతా ఒక్కసారి సినిమా రీలులా కళ్ళ ముందు తిరిగింది. వొళ్ళంతా చెమటలతో తడిసింది. తల బరువెక్కింది. మెదడులో నరాలు చిట్లిపోతున్నాయి. ఇంక ఆలోచించే శక్తిలేక నీరసంగా శూన్యంలోకి చూస్తూ కూర్చున్నాను. బస్సు ఊరి పొలిమేరల్లోకి వచ్చింది. మళ్ళీ ఆరాటం అధికమయింది. నా మున్నాను మళ్ళీ చూస్తానా?


అప్పుడే చీకట్లు విచ్చుకుంటున్నాయి. విజయవాడలో బస్సు ఆగడమే తరువాయి. ఒక్క అంగలో ఆటోలో పడ్డాను. ఆటో ఇంటి ముందాగింది. అదిరే గుండెలతో, లేని శక్తినంతటినీ కూడదీసుకుంటూ గుమ్మంలో అడుగుపెట్టాను. ''సుభద్రా!'' అని జీరబోయిన గొంతుతో నూతిలోనించి వచ్చింది ఒక పిలుపు. తడబడే అడుగులతో హాల్లోకి ప్రవేశించాను.

ఆశ్చర్యం, ఆనందం, అనురాగం ఒక్కసారిగా ఉప్పెనలా నన్ను ముంచెత్తివేశాయి. నా కన్నీటి పొరల మధ్య నుంచి అస్పష్టంగా తలవంచుకుని కూర్చున్న నా మున్నా, .

ఆథర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా పదమూడవ జాతీయ మహాసభలు ఫిబ్రవరి 28, మార్చి 1, 2 తేదీలలో గుజరాత్‌లోని అహమ్మదాబాద్‌లో వైభవంగా జరిగాయి. ఈ సభలలో అన్ని రాష్ట్రాల నుండి, అన్ని భాషలకు చెందిన అనేకమంది రచయితలు, రచయిత్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

మనకు ఎన్నో భాషలు వున్నా అన్ని భాషలకీ, అన్ని సాహిత్యాలకీ ఒకటే పునాది అంటూ సభ ప్రారంభకులు గుజరాత్ గవర్నరు శ్రీ ఆర్.కె. త్రివేది - భారతీయ ప్రజలందరిలోను ఈ అవగాహన పెంపొందించడానికి అన్ని ప్రాంతీయ భాషలలోని సాహిత్యమూ యితర ప్రాంతీయ భాషలలోకి, మన జాతీయ భాష అయిన హిందీలోకి తర్జుమా కావాలని, అందుకోసం గిల్డ్ కృషిచేయాలని అన్నారు.

ఈ సభకు గుజరాత్ విద్యామంత్రి శ్రీ హస్‌ముఖ్ పటేల్ స్వాగతం పలికారు. ఆథర్స్ గిల్డ్ సెక్రటరీ జనరల్ శ్రీ రాజేంద్ర అవస్తి పరిచయాలు చేశారు. ప్రెసిడెంట్ శ్రీ ఎల్.ఎం. సింఘ్వి సంస్థ పటిష్టత గురించి, ఆవశ్యకత గురించి వివరించి, అన్ని ప్రాంతీయ భాషల్లోని సాహిత్యం జాతీయ భాషలోకి అనువదించబడాలని స్పష్టంగా చెప్పారు.




''ఒరేయ్ వీరేంద్రా! ఆ - డబ్బు సంపాదించడం ఎలా, డబ్బుని గుణించడం ఎలా - లాటి గ్రంథాలు చదివి, ఊరికే కాలం వృథా చెయ్యక; నాతో షాపుకి రా! ఇవాళ వ్యాపారంలో ఒక కొత్త రహస్యం నీకు చూపిస్తాను'' అని బయలుదేరాడు వడ్డీ కాసులయ్య. పుస్తకం పక్కన పారేసి బయలుదేరాడు వీరేంద్ర.

కాసులయ్య కళ్ళజోడు షాపు అంటే ఆ చుట్టుపట్ల తెగ ప్రసిద్ధి. ఏదైనా కొత్త మోడల్ మార్కెట్లోకి వచ్చిందీ అంటే, అది ఆయన షాపులోకే ముందు వస్తుంది అనేది అందరికీ తెలిసిన రహస్యం. ఏదైనా ఒక మోడల్ కళ్ళజోడు ఆయన షాపులో దొరకలేదూ అంటే, అది ఇక దేశంలో ఎక్కడా దొరకదు అని ప్రతీతి. ఎంతమంది పనివాళ్ళు వున్నా ప్రతి ఒక కస్టమర్‌నీ తాను స్వయంగా చూసుకుంటాడు అనేది ఆయన ప్రత్యేకత.

* * *

ఆ రోజు మధ్యాహ్నందాకా మామూలుగానే సాగిన వ్యాపారం చూసి, వీరేంద్రకి బోరు కొట్టసాగింది. ''ఏదో రహస్యం చెప్తానని, చెప్పడేమిటి ఈయన'' అని తండ్రి మీద మనస్సులో విసుక్కోసాగాడు.

ఇంతలో ఎరుపురంగు మారుతీ కారులోంచి, ఓ బడా మందుబాబుగారు దిగి, తాళం చెవులు తిప్పు[illegible]ంటూ, కళ్ళకున్న ''ఫోటో గ్రే'' అద్దాలు జేబులో [illegible] ంబుల్ ఫైవ్ సిగరెట్టు వెలిగిస్తూ, ''లేటెస్ట్ మోడల్ ఏదైనా వచ్చిందా గురూజీ?'' అని కాసులయ్య

## డబ్బు డబ్బు

గారిని అడిగాడు. కాసులయ్య వీరేంద్ర కేసి తిరిగి, ''కూల్ డ్రింక్ ఓటి తెప్పించు'' అని, మందు బాబుగారు కేసి తిరిగి, ''లోపలికి రండి సార్'' అంటూ వేరే ఓ చిన్న అద్దాల గదిలోకి తీసికెళ్ళి సోఫాలో కూర్చోబెట్టాడు. బీరువా లాకర్ తెరిచి అందులోంచి ఓ కళ్ళజోడు బయటికి తీశాడు. మందుబాబు కళ్ళు

# ఆథర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా అఖిల భారత సభలు

నేడు విభిన్నమైన పద్ధతులలో రచనలు చేస్తున్న రచయితల స్వేచ్ఛ, వారి హక్కులు, బాధ్యతల గురించి జరిగిన చర్చలో శ్రీ గులాబ్‌దాస్ బ్రోకర్, శ్రీ అమరీష్ చౌధురి, శ్రీ పార్థసారథి, ఆర్.ఎస్. భట్, శ్రీమతి కాంతా గ్రోవర్, శ్రీ రమేష్ మెహతా, శ్రీ అనూప్ సింగ్, డాక్టర్ సురేష్ డింగ్రా, శ్రీ హిమాంశు జోషి, మోతీలాల్ జట్‌వానీ, శ్రీమతి ఇందిరా దీవాన్, శ్రీమతి ఆశాలతా కులశ్రేష్ఠ ప్రభృతులు పాల్గొన్నారు.

ఆ సాయంత్రం విశాల ఆశ్రమ్‌లో గుజరాత్ కళాకారులచే ప్రదర్శింపబడిన జానపద నృత్యం అందరినీ ఎంతో అలరించింది. మర్నాడు మార్చి ఒకటి సాయంత్రం భారతీయ భాషా కోయిలలు కవితా గానం చేశాయి. మార్చి రెండు రాత్రి బయలుదేరి ద్వారక సందర్శించడానికి గుజరాత్ రవాణా శాఖ ఏర్పాటుచేసిన యాత్రా బస్సుల్లో అందరూ సర్దుకోవడంతో సభలు దిగ్విజయంగా ముగిశాయి.

—జానకీబాల



జ్యోతి వెలిగించి సభా ప్రారంభం చేస్తున్న గుజరాత్ గవర్నర్ శ్రీ ఆర్.కె. త్రివేది. శ్రీ గులాబ్‌దాస్ బ్రోకర్, శ్రీమతి (డాక్టర్) ఆశాలతా కులశ్రేష్ఠ వేదికపై వున్నారు

నా జీవిత సర్వస్వం కన్పిస్తున్నాడు. అంతే! ఒక్క ఉదుటున వెళ్ళి వాడిని గాఢంగా కౌగిలించుకుని, ముద్దులతో ముంచెత్తుతూ ఆప్యాయంగా వళ్ళంతా నిమురుతున్నాను. నాకు మళ్ళీ జీవితం మీద ఆశ చిగురించింది. కొంచెం తేరుకుని చూశాను. ప్రక్కనే ఆనందంగా వున్న సుభద్ర, చుట్టూ మా ఆఫీసు కొలీగ్స్ అంతా వున్నారు. నమ్మలేనట్టు మళ్ళీ, మళ్ళీ చూశాను.

"ఏమండీ! వీడు ఎంత కంగారు పెట్టేశాడనుకున్నారు? నిన్న బడి వదిలి పెట్టిన తరువాత మున్నా ఎంతకీ ఇంటికి రాలేదు. ఏదిక్కూ తోచక, మీ ఆఫీసుకు ప్రక్క వాళ్ళ అబ్బాయి చేత కబురు చేశాను. పాపం రామారావుగారూ, రామకృష్ణగారూ, సుందరంగారూ అందరూవచ్చారు. కామేశ్వరరావుగారూ, ఆయన భార్య అయితే రాత్రంతా మనింట్లోనే వుండి నాకు ధైర్యం చెప్పారు. పోలీసు రిపోర్టిచ్చి, నిద్రాహారాల్లేకుండా ఆటోల మీదా, సైకిళ్ళ మీదా, స్కూటర్లమీదా మున్నా కోసం ఊరంతా తిరిగి, తిరిగి వెతికి వాడిని ఇంతకుముందే ఇంటికి తీసుకొచ్చారు. నిజంగా మన అదృష్టమండీ! దేవుడు వీళ్ళందరి రూపంలో వచ్చి, మన మున్నాను మనకు దక్కించాడు. ........." సుభద్ర ఇంకా ఏమిటో చెప్తోంది.

నా శిరస్సు లజ్జా భారంతో అధోముఖమవుతుండగా, నా కళ్ళు కృతజ్ఞతా వర్షాన్ని కురిపిస్తుండగా, పశ్చాత్తప్త హృదయుడనై అందరికీ హృదయ పూర్వకంగా చేతులెత్తి జోడించాను.

●

జిగేల్‌మన్నాయి. వెంటనే కాసులయ్యగారు అందుకున్నాడు, "ఈ మోడల్స్ ఇండియాలో ఇంతవరకు రెండే రెండు వచ్చాయి సార్! క్రితం నెల ఢిల్లీలో జరిగిన మా సిల్వర్ జూబిలీ ఫంక్షన్‌లో అసోసియేషన్ తరఫున రాజీవ్ గాంధి గారికి ఒకటి ప్రెజెంట్ చేశాం సార్! ఇది రెండోది. నేను పట్టుకొచ్చాను. చూడండి సార్" అంటూ ఆయన చేతికిచ్చాడు.

కూల్‌డ్రింక్‌తో లోపలికి వచ్చిన వీరేంద్ర కొద్దిగా ఆశ్చర్యపోయాడు — ఈ మోడల్ అరుదైన మాట నిజమే కాని, రెండే రావడమేమిటి, అందులో ఒకటి రాజీవ్ గాంధి కివ్వడమేమిటి — అని.

మందుబాబుగ్గారు అడిగాడు, "వాటీజ్ యిట్స్ కాస్ట్? ఎంత యిది?"

"ఎ..ని..మి..ది.. వందలండి" చాలా జాగ్రత్తగా చెప్పాడు కాసులయ్యగారు.

"ఐసీ" అంటూ పర్సు తీశాడు మందుబాబుగారు.

"ఐ టూసీ" అనుకున్నాడు వీరేంద్ర — ఎందుకంటే ఎంత ఎక్కువకి అమ్మినా దాని ఖరీదు ఆరొందలు దాటదు.

ఇంతలోకి కాసులయ్యగారు మళ్ళీ అందుకున్నాడు— "ఇప్పుడు నేను చెప్పింది ఒట్టి ఫ్రేమ్ ఖరీదే సార్! ఈ మోడల్‌కి అద్దాల ఖరీదు వేరే సార్!"

అదిరిపోయాడు వీరేంద్ర. నోట్లో వున్న సిగరెట్ తాలూకు పొగ కళ్ళల్లోకి పోతూంటే, కళ్ళు సగం చిట్లించి "ఆహా! అదెంత?" అని అడిగాడు బాబుగారు.

"రెండొందలు సార్" చెప్పాడు కాసులయ్యగారు.

వెంటనే వెయ్యి రూపాయిలు చేతిలో పెడుతున్న బాబుగార్ని చూసి, కాసులయ్యగారు చిన్నగా ఓ "వ్యాపారపు స్మైల్" చేసి, "క్షమించాలి. నేను చెప్పింది ఒక్కొక్క అద్దం ఖరీదు సార్! మీకు రెండూ కావాలిగదా!" అంటూ కంటి తుదల్లోంచి వీరేంద్రని చూశాడు.

"ఔను, యస్" అంటూ మరో రెండొందలు చేతిలో పెట్టి వెళ్ళిపోతున్న మందుబాబుగారి వెనిదగ్గర కాసులయ్య వేసిన పూలతోట చూసి కళ్ళు తిరిగిపడిపోయాడు వీరేంద్ర. మందుబాబుగారు త్రాగడం మర్చిపోయిన కూల్‌డ్రింక్ వీరేంద్ర ముఖం మీద చిలకరించసాగాడు కాసులయ్య.



●